# ఆది అపోస్తలులు ప్రతి ఆదివారమున ప్రభురాత్రిభోజనము చేసారా? అసలు అ. కార్య 20:7 సంగతి మీకు తెలుసా?

==================================================================================


## బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ


అ.కార్య 20:7 వ వచనము తీసుకుని అది ప్రభురాత్రిభోజనము అని చెప్పుచూ క్రైస్తవ విశ్వాసులను మోసగించు అబద్ధబోధకులు ఎందరో ఉన్నారు. వీరికి బైబిలు కాలమానం తెలియకపోవడమే ఈ తప్పుకి గల ముఖ్యకారణం. ఈ సన్నివేశం అపోస్తలుడైన పౌలు మూడవ ప్రయాణములో జరిగినది. పౌలు గారి ప్రయాణముల జాబితాను క్రింద వ్రాసాను చూడండి. అదీ ఆయనకు వీడ్కోలు ప్రార్ధన మీటింగు. షబ్బాతు అయ్యిపోయిన తరువాత వచ్చిన రాత్రి అది (ఆదివారం).ఆ రాత్రంతా జరిగిన సన్నివేశం అది అంతే గాని దాన్ని ఒక సిద్ధంతముగా రూపొందించడానికిలేదు. అది సిద్ధాంతపరమైన వాక్యం కాదు.

**1, ఆదివారం పునరుత్తాన దినమని**
**2, ఆదివారం చందా పట్టారని**
**3, ఆదివారం రొట్టె విరిచారని**

ఈ మూడు దొంగ మాటలు చెప్పి విశ్వాసులను మోసగించు క్రైస్తవ సంఘాలలో "క్రీస్తు సంఘము"  అను మతశాఖ మరీ మోసకరమైనది. వీరికి బైబిలు కాలమానం తెలియదు, అపోస్తలుడైన పౌలు ప్రయాణాలను సరిగ్గా స్టడీ చేసినవారు కారు.

బైబిలు కాలమాన ప్రకారం సాయంత్రము నుండి రోజు ప్రారంభము అవుతుంది మరుసటి సాయంత్రముతో రోజు ముగుస్తుంది.

అ.కార్య 20:7 వచనము ఆదివారమున అని ఉంది గనుక వీరి తప్పుడు ఆలోచన ఇక ఆదివారమున అనే అనుకుంటున్నారు. అది రాత్రి సమయమా లేక పగటి సమయమా అనేది కూడా వివేచించుకునే జ్ఞానము వారికి లేదు. ఇది మీకు అర్ధం కావాలంటే కొన్ని ఇంగ్లీషు బైబిల్స్ ఏమి చెపుతున్నాయో చూడాలి:

**1, ది న్యూ ఇంగ్లీష్ బైబిల్:**

అ.కార్య 20:7 శనివారము రాత్రి మేము రొట్టెవిరుచుటకు కూడినప్పుడు....

**2, కంకార్డెంట్ వెర్షన్:**
అ.కార్య 20:7 షబ్బాతు దినములలో  ఒక దినము
మేము రొట్టెవిరుచుటకు  కూడినప్పుడు...

**3, ది న్యూ టెస్టమెంట్ బై విల్లీం బార్క్లే:**
అ.కార్య 20:7 శనివారము సాయంత్రమున
మేము సహవాస భోజనమునకు కూడినప్పుడు....

**4, గుడ్ న్యూస్ ఫర్ మోడరన్ మేన్:**
అ.కార్య 20:7 శనివారము సాయంత్రమున
మేము సహవాస భోజనమునకు కూడినప్పుడు....

**5, డయాగ్లాట్:(ఒక ఇంటర్ లైనర్ ట్రాన్స్ లేషన్ బై బెన్ విల్సన్)**
అ.కార్య 20:7 షబ్బాతులలో మొదటన,
మేము రొట్టెవిరచుటకు కూడినప్పుడు.....

**6, ది కింగ్ డం ఇంటర్ లైనర్ ట్రాన్స్ లేషన్ ఆఫ్ ది గ్రీక్ స్క్రిప్చర్స్:**
అ.కార్య 20:7 షబ్బాతులలో ఒక షబ్బాతున,
మేము రొట్టెవిరచుటకు కూడినప్పుడు.....

**7, న్యూ ఇంటర్నేషన్ వెర్షన్ ఇంటర్ లైనర్ గ్రీకు/ఇంగ్లీష్ న్యూ టెస్టమెంట్:**
అ.కార్య 20:7 షబ్బాతులలో ఒక షబ్బాతున,
మేము కూడినప్పుడు......

**8, ది ఇంటర్ లైనర్ హిబ్రూ/గ్రీకు ఇంగ్లీషు బైబిలు:**
అ.కార్య 20:7 షబ్బాతులలో ఒక షబ్బాతున,
మేము కూడినప్పుడు......

**9, ది జ్యూయిష్ న్యూ టెస్టమెంట్:**
అ.కార్య 20:7 శనివారము రాత్రి మేము
రొట్టె విరుచుటకు కూడినప్పుడు....

**10, ఫెర్రర్ ఫెంటన్ వెర్షన్:**
అ.కార్య 20:7 షబ్బాతులలో మొదటన
మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు....

**11, నో గ్రేటర్ లవ్ బై రుచుంగా పొడ్రైట్:**
అ.కార్య 20:7 శనివారము సాయంత్రమున
రొట్టె విరచుటకు కూడినప్పుడు.....

**12, హోలీ బైబిల్ ఈజీ టు రీడ్ వెర్షన్ బై డబ్ల్యూ.బి.టి.సి.**

అ.కార్య 20:7 శనివారము మేము
రొట్టె విరచుటకు కూడినప్పుడు.....

**13. ది న్యూ టెస్టమెంట్ ఇన్ ది లాంగ్వేజ్ టుడే బై విల్లీం ఎఫ్ బెక్**

అ.కార్య 20:7 శనివారము మేము
రొట్టె విరచుటకు కూడినప్పుడు.....

ఇంకా వెతకండి అనేకమైన తర్జుమాలు చూడండి.

శనివారము సాయంకాలము అంటే, ఆదివారం.

షబ్బాతులలో ఒక షబ్బాతున అంటే, పస్కా పండుగ నుండి పెంతెకోస్తు పండుగ నడుమ వచ్చే ఏడు షబ్బాతులలో ఒక షబ్బాతు  అని:

| ఆదివారం | సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం |
|---|---|---|---|---|---|---|
| | | | నీసాన్ 14 | నీసాన్ 15 | నీసాన్ 16 | నీసాన్ 17 |
| నీసాన్ 18 | నీసాన్ 19 | నీసాన్  20 | నీసాన్ 21 | నీసాన్ 22 | నీసాన్  23 | నీసాన్ 24 |
| నీసాన్  25 | నీసాన్  26 | నీసాన్  27 | నీసాన్  28 | నీసాన్  29 | నీసాన్ 30 | జీప్ 1 |
| జీప్ 2 | జీప్ 3 | జీప్ 4 | జీప్ 5 | జీప్ 6 | జీప్ 7 | జీప్ 8 |
| జీప్ 9 | జీప్ 10 | జీప్ 11 | జీప్ 12 | జీప్ 13 | జీప్ 14 | జీప్ 15 |
| జీప్ 16 | జీప్ 17 | జీప్ 18 | జీప్ 19 | జీప్ 20 | జీప్ 21 | జీప్ 22 |
| జీప్ 23 | జీప్ 24 | జీప్ 25 | జీప్ 26 | జీప్ 26 | జీప్ 28 | జీప్ 29 |
| సీవాన్ 1 | సీవాన్ 2 | సీవాన్ 3 | సీవాన్ 4 | సీవాన్ 5 | సీవాన్ 6 | సీవాన్ 7 |
| సీవాన్ 8 వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ) | | | | | | |

బైబిలు కాలమాన ప్రకారం సాయంత్రము నుండి రోజు ప్రారంభము అవుతుంది మరుసటి సాయంత్రముతో రోజు ముగుస్తుంది. ఆది 1:5, నిర్గమ 12:18, లేవీ 23:32, నెహెమ్యా 13:19, యోహాను 11:9.

ప్రతి దినమునకు ముందు రాత్రి తరువాత పగలు వచ్చును: గనుక అ.కార్య 20:7 వ వచనము శనివారము సాయంకాలము అనగా ఆదివారము ప్రారంభ సమయము అది రాత్రివేళ. పగలు కాదు:

**శనివారము సాయంకాలము = ఆదివారం మొదలు అవ్వుట**
**రాత్రి ముందు పగలు తరువాత:**
**ఇప్పుడు రాత్రివేళ జరిగిన సంగతులు చూద్దాం:**

1, అపోస్తలుడైన సౌలు రొట్టె విరచుట అంటే సాదారన ఆహారము తినుట అని మాత్రమే గాని అది పస్కా కాదు: ప్రభురాత్రి భోజనము అనునది పస్కాకు సాదృష్యం. పస్కా సంవత్సరానికి ఒక్కసారే వస్తుంది గాని ప్రతి ఆదివారమున రాదు, అ.కార్య 20:7

2, అర్ధరాత్రి వరకు ప్రసంగించాడు, అ.కార్య 20:7

3, మేము కూడియున్న మేడ గదిలో అనేక దీపములుండెను, అ.కార్య 20:8

4, ఐతుకు మూడవ అంతస్తు నుండి క్రింద పడిపోవుట, అ. కార్య 20:9

5, అపోస్తలుడైన సౌలు క్రిందికి వెళ్ళి అతనిని పైకి తెచ్చుట, అ. కార్య 20:10

6, సౌలు మరళా రొట్టె విరిచి తినుట అంటే సామాన్య ఆహారము మరళా తినుట, అ.కార్య 20:11

7, తెల్లవారువరకు విస్తారముగా సంభాషించి బయలుదేరుట, అ.కార్య 20:12

8, చిన్నవాడిని బ్రతికించి వారికి విశేషమైన ఆదరణ కలిగించుట అ.కార్య 20:12

**ఆదివారము తెల్లవారుఝామున సౌలు బయలుదేరుట**
**పగలు అంతా ఆయన ఓడలో ఉన్నాడు:**

9, అపోస్తలుడైన సౌలు తెల్;లవారిన తరువాత బయలుదేరుట, అ.కార్య 20:11

10, సహోదరులను అస్సులో కలుసుకొనుట, అ.కార్య 20:13

11. ఓడ ఎక్కి మితులేనేకు వెళ్ళుట, అ.కార్య 20:14.

సౌలు గారు ఆదివారం ఆరాధన ఎక్కడ చేసాడు? ఆదివారం తెల్లవారిన తరువాత ఓడలో ఉంటే...ఆదివారం రొట్టె విరిచాడా? "క్రీస్తు సంఘ" మతశాఖ వారికి అసలు కళ్ళు ఉన్నాయా? ఒకసారి ఆలోచించండి.

అపోస్తలుడైన సౌలు ఎక్కడ విరిచాడు రొట్టె?
ఎక్కడ చేసాడు ఆదివారం ఆరాధన?

గనుక మోసపోకండి. మీరు మోసపోయి ఎదుటివారిని మోసగించ ప్రయత్నించకండి.